తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
10 ఫిబ్రవరి 2025
సంపుటి : 231
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

- మోడీ అమెరికా టూర్ తర్వాతే అంటూ అధిష్టానం సంకేతాలు
- కుర్చీ కోసం పెరుగుతున్న పోటీ
- టెన్షన్‌లో ఆశావహులు

న్యూఢిల్లీ
ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్న నేతల సంఖ్య పెరిగిపోతోంది. కొందరు సిట్టింగ్ ఎంపీలు కూడా సీఎం పదవిపై కన్నేశారు. అయితే ఎన్నికైన శాసనసభ్యుల్లో ఎవరో ఒకరిని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడానికే బీజేపీ కేంద్ర -మిగతా 2 లో


# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు



- అన్నింటా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారు
- రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు
- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన సరికాదు
- కాంగ్రెస్‌పార్టీగా మేమూ, మా ఆలోచనలు మారాలి
- పీవీకి కాంగ్రెస్ చాలా చేసింది
- కేరళ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్
'ఒకే వ్యక్తి-ఒకే పార్టీ' అనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రహస్య అజెండా అనీ, దానికే ఆయన 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' అని పేరు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డు, సర్పంచ్ ఎన్నికలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు మొత్తంగా ఆయన పెత్తనాన్నే -మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

- 31 మంది మావోయిస్టులు ఇద్దరు జవాన్లు మృతి
- బీజాపూర్ అడవుల్లో భీకర యుద్ధం
- వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజీ సుందర్‌లాల్

చర్ల
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నారాయణపూర్‌లను ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవనం ప్రాంతంలోని దండకారణ్యంలో ఆదివారం మావోయిస్టులు, పోలీసులకు మధ్య -మిగతా 2 లో



## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

-నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా
- తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు

-హైదరాబాద్
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక సోమవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నది. బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నది. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వేదిక విజ్ఞప్తి చేసింది. కార్మిక, రైతు, -మిగతా 2 లో

## అణు చట్టాల సవరణ

- మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో కేంద్రం ప్రకటన
- అమెరికా, ఫ్రాన్స్ కంపెనీలకు ఆమోదం



న్యూఢిల్లీ
అణు బాధ్యతా చట్టాన్ని, అణు ఇంధన చట్టాన్ని సవరిస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం అమెరికా, ఫ్రాన్స్ పర్యటనకు బయలుదేరుతున్న నేపథ్యంలో -మిగతా 2 లో

## సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

- షరతులు లేకుండా పండిన కందులను కొనుగోలు చేయాలి
- సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- బీఆర్‌ఎస్‌ది జగమంత పాలన.. కాంగ్రెస్‌ది సగమంత పాలన
- ఎన్నికల ముందు హామీల కోతలు..
- ఎన్నికల తర్వాత వాగ్దానాల అమలులో కోతలు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



-సిద్దిపేట
48 గంటల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు ఇస్తున్నామని బోగస్ మాటలు మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. చేతలు మాత్రం చేదుగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్ల కొనుగోలుకు రావలసిన రూ 432 కోట్ల బోనస్‌ను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ -మిగతా 2 లో

# కాంగ్రెస్ కులగణన తప్పుల తడక



- బీసీల జనాభాను కావాలనే తగ్గించారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి
- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. ఎన్నికల ముందిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కేందుకే బీసీల జనాభాను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై తమ పార్టీ శాసనసభ, శాసనమండలిలో నిరసన తెలిపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బలహీన వర్గాలు -మిగతా 2 లో



## ఎంఐఎం ఎఫెక్ట్

- ఢిల్లీ అసెంబ్లీకి రెండు స్థానాల్లో పోటీ
- మైనారిటీ ప్రజల ఓట్లను చీల్చిన పతంగి
- ముస్తాఫాబాద్‌లో బీజేపీ విజయానికి బాటలు
- ఓఖ్లాలో ఆప్ మెజారిటీకి గండి

న్యూఢిల్లీ :
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌లు వేర్వేరుగా పోటీ చేయటం బీజేపీ విజయానికి చాలా చక్కగా కలిసి వచ్చింది. -మిగతా 2 లో



## మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

- ఈశాన్య రాష్ట్రంలో కీలక పరిణామం
- రెండేండ్లుగా కొనసాగుతున్న హింస బీరెన్ సింగ్ మెడకు
- ఆడియో క్లిప్‌ల వ్యవహారం
- భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉండాలి
- కేంద్ర హౌంమంత్రిత్వ శాఖ ఆదేశాలు

ఇంఫాల్
ఢిల్లీలో బీజేపీ గెలిచినా.. ఇంతవరకూ సీఎం అభ్యర్థిని ఖరారు చేయలేదు. మరోవైపు, మణిపూర్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

(మొదటి తరువాయి)

కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా ప్రధాని మోడీ వస్తున్నారంటే దేశంలో రాజకీయ పరిస్థితులు ఏ దిశగా సాగుతున్నాయో అర్థమవుతున్నదని చెప్పారు. దేశంలో కుటుంబ నియంత్రణ పాటించాలని నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వమేననీ, దాన్ని సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాదిరాష్ట్రాలను ప్రశంసించాల్సింది పోయి, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఓట్లు, సీట్లలో కోతలు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో మళయాళీ దినపత్రిక మాతృభూమి ఆధ్వర్యంలో ఆదివారం 'ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ నినాదం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. సమగ్ర కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రతి దాన్నీ తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ, ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని చెప్పారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని అభిలషించారు. ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడుతున్నదని తెలిపారు. దీనికోసం అవసరమైతే తాను చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. బీజేపీ విషయంలో విపక్ష పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నా, కలిసి సాగలేకపోతున్నారనీ, దీనికి పరిష్కారం ఏమిటని సభికులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. దానికోసమే ఇండియా కూటమి ఏర్పాటు చేశామనీ, అయితే అందరూ అన్నీ కోరుకోవడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని విశ్లేషించారు. దీనికి ఢిల్లీ, హర్యానా ఎన్నికలను ఉదహరించారు. హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారనీ, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమై, బీజేపీ లాభపడిందని విశ్లేషించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని తాను ప్రధాని మోడీని కోరానని చెప్పారు. అలాకాకుండా జనాభా ప్రాతిపదికన సీట్లునిర్ణయిస్తే, ఇప్పుడున్న సీట్లను కూడా దక్షిణాది రాష్ట్రాలు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లతోనే కేంద్రంలో అధికారంలోకి రావచ్చనీ, అప్పుడు దక్షిణాది అవసరం వారికి ఉండదనీ, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికను కాంగ్రెస్‌పార్టీ అంగీకరించబోదని స్పష్టంచేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలని ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం లాగేసుకుంటున్నదనీ, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నా, రాష్ట్ర యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కూడా కేంద్రమే నియమిస్తామని ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. నదుల అనుసంధానంలోనూ ఇదే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగంలో కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలను నిర్ణయించారనీ, కానీ ప్రధాని మోడీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి విషయాలపై ప్రజా ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అదంతా బీజేపీ, నరేంద్ర మోడీ, వాట్సాప్ యూనివర్సిటీ సృష్టి అని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పీవీ నర్సింహారావుకు గ్రామ సర్పంచ్ మొదలు రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర హెూం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభారుపటేల్‌కు కూడా ఆర్‌ఎస్‌ఎస్ ముద్ర వేసి, తాము ఆయన వారసులం అని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు.

## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

(మొదటి తరువాయి)

నాయకత్వం సుముఖంగా ఉన్నదని తెలుస్తోంది. ఎంపీల్లో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే రెండు ఉప ఎన్నికలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంపీ పదవి కి రాజీనామా చేస్తే ఖాళీ అయ్యే స్థానానికి ఒక ఎన్నిక, ఆరు నెలల్లోగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి మరో ఎన్నిక అవసరమవుతాయి. న్యూఢిల్లీలో ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకున్న పర్వేష్ వర్మకే ఎక్కువ అవ కాశాలు ఉన్నాయని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ వెస్ట్ ఢిల్లీ లోక్‌సభ స్థానం నుండి రెండుసార్లు విజయం సాధించారు. జాట్ కులానికి చెందిన వాడు. ఆ సమాజంలో ఆయనకు గట్టి పట్టుంది. శాసనసభ ఎన్నికల్లో జాట్లు బీజేపీకే కొమ్ము కాశారు. ఆప్ ప్రభుత్వ హయాంలో బీజేపీ శాసనస భాపక్ష నేతగా వ్యవహరిం చిన విజేందర్ గుప్తా కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. ఆయన రోహిణి స్థానంలో హ్యాట్రిక్ విజయం సాధించి శాసనసభలో ప్రవేశిస్తున్నారు. 'ముఖ్యమంత్రి పదవిపై ఇప్పుడే ఏమీ చెప్పలేము. పార్టీ నాయకత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోదు. ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీజేపీ వర్గాలు తెలి పాయి. మరోవైపు అందరినీ ఆశ్చర్య పరుస్తూ కొత్త వ్యక్తిని తెర పైకి తెచ్చే అవకాశాలూ ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే బీజేపీకి ఆ చరిత్ర ఉంది.

### అమిత్ షాతో నడ్డా కీలక భేటీ..

ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపికపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఢిల్లీలో భేటీ అయ్యారు.అంతకు ముందు ప్రధాని మోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా.. తాజా భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దష్టిలో ఉంచుకొని కమలనాథులు విస్త త సంప్రదింపులు జరుపుతున్నట్లు లీకులు వస్తున్నాయి. అయితే, సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకి మినహాయింపు కాకపోవచ్చని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

(మొదటి తరువాయి)

చేశారు. సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అయిందని, సన్న వడ్లకు బోనస్ బోగస్, రైతు భరోసా బోగస్, పంటల బీమా బోగస్ అని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తర కుమారుని మాటలు మాట్లాడుతున్నారని, రైతులకు క్షమాపణ చెప్పాలని, పాలాభిషేకాలు ఎందుకని ప్రశ్నించారు. గట్ల మల్యాలకు చెందిన రైతులు ఆదివారం ఉదయం తనను కలిసి బోనస్ డబ్బులు పడలేదని చెప్పడంతో తన నియోజకవర్గమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్లకు బోనస్ పడలేదన్న విషయం తెలిసిందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వెళ్తే రైతులు, ప్రజలే అభిషేకాలు చేస్తారని ఎద్దేవా చేశారు. అలాగే, రైతులు పండించిన కందులను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయడానికి సీఎం అనుమతివ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఎకరాకు మూడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు. ఎకరాకు 6 నుంచి 10 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కందులకు రూ 400 బోనస్ అని చెప్పిందని, మద్దతు ధర రూ 7500 ఉందని, బోనస్‌తో కలుపుకొని రూ 7900కి కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల పంటలను ఆన్‌లైన్ పొందుపరచకపోవడంతో కొంతమందివి మిస్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు అని, ఈ విషయంపై ఆయన స్పందన లేదని ఆరోపించారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకే బయట అమ్ముకుంటున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

(మొదటి తరువాయి)

జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు మృతిచెందగా, మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్టు బస్తర్ ఐజీ సుందర్‌లాల్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దు నేషనల్ పార్క్ కీకారణ్యంలో డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా సుమారు 300 మంది భద్రతా బలగాలతో అడవిలో ఆదివారం తెల్లవారుజాము నుంచే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో కాల్పులు మొదలుకావడంతో భద్రతాదళాలు ప్రతిస్పందించాయి. హెూరాహెూరీగా సాగిన కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, మృతదేహాలను సైనికులు స్వాధీనపరచుకున్నారని సుందర్‌లాల్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు చెప్పారు. చనిపోయిన సైనికుల్లో డీఆర్‌డీ హెచ్‌సీ నరేష్ ధ్రువ్, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ వాసిత్ రౌటే ఉన్నారు. గాయపడిన వారిలో డీఆర్‌జీ కానిస్టేబుల్ జగ్గు కల్మ, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ గులాబ్ మాండవి ఉన్నారు. కాగా, ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో నేషనల్ పార్క్ ఇంద్రావతి కమిటీ తోపాటు తెలంగాణ మావోయిస్టు పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 76 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్టు సమాచారం. ఛత్తీస్‌గఢ్ పోలీసులు చెబుతున్న దానిప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్లు ఊపందుకున్నాయి. భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో.. ఇప్పటివరకు 219 మంది మావోయిస్టులను హతమార్చినట్టు అధికారవర్గాలు పేర్కొంటున్నాయిద

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

(మొదటి తరువాయి)

కార్మిక, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్రం బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టింది. ముఖ్యంగా కార్మికులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదు. ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టి ఆయా వర్గాలను ఉపాధికి దూరం చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించి, రైతులను కూలీలుగా మార్చేందుకు కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించింది. మైనార్టీ, దళిత, గిరిజనుల అభివృద్ధిని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో సవరణలు చేయాలనే డిమాండ్‌తో నేడు మహాధర్నాకు ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపునిచ్చింది. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, టీజీఎస్, ఆవాజ్, తెలంగాణ వృత్తిసంఘాల సమన్వయ కమిటీ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, పట్నం, ఆదివాసీ గిరిజన సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరుగుతున్నది.

# మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

(మొదటి తరువాయి)

చేశారు. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా, మణిపూర్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన ఆయన.. గవర్నర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. అయితే ఈ నిర్ణయానికి ముందు.. బీరెన్ సింగ్ ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కూడా కలిశారు. ఇంతలో, హెూం మంత్రిత్వ శాఖ అన్ని భద్రతా సంస్థలను హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశాలు జారీచేసింది.చాలా కాలంగా, బీరెన్ సింగ్ పట్ల బీజేపీ ఎమ్మెల్యేల్లో ఆగ్రహం ఉన్నది. గతేడాది అక్టోబర్‌లో మణిపూర్‌లోని 19 మంది బీజేపీ ఎమ్మెల్యేలు బీరెన్‌సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి లేఖ పంపారు. ఈ లేఖపై సంతకం చేసిన వారిలో అసెంబ్లీ స్పీకర్ తోక్‌చోమ్ సత్యబ్రత సింగ్, మంత్రులు తొంగం విశ్వజిత్ సింగ్, యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఉన్నారు. మణిపూర్‌లో ఇంకా శాంతి ఎందుకు పునరుద్ధరించబడలేదని ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. త్వరగా పరిష్కారం దొరకకపోతే, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే డిమాండ్ వస్తుందని వివరించార. మణిపూర్ హింసను చల్లార్చటానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మోడీని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా.. ఇంతవరకూ ఆయన అక్కడికి వెళ్లలేదు. పైగా, స్థానికులను అణగదొక్కటానికి భద్రతాబలగాలు మరింతగా పెంచి అక్కడి ప్రజల్లో అగ్గిరాజేశారు. దీనికితోడు సీఎం అల్లుడు, మంత్రుల ఇండ్లపై దాడులు పెరిగిపోవటంతో.. బీరెన్ రాజీనామా చేయక తప్పలేదు. రెండేండ్లుగా కొనసాగుతున్న హింస మణిపూర్‌లో జాతిహింస చాలా కాలంగా తీవ్రమైన సమస్యగా మారింది.

# కాంగ్రెస్ కులగణన తప్పుల తడక

(మొదటి తరువాయి)

ఆందోళనలతో ఉన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీలు తదితర ప్రభుత్వ పథకాల్లో తమ వాటా తగ్గుతుందేమోనని వారు భయపడుతున్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసింది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామనీ, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ చెప్పించింది. ఏడాది గడిచినా బీసీ డిక్లరేషన్ కోసం నయా పైసా కేటాయించలేదు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో కార్పొరేషన్ రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. 22 లక్షల మందిని బీసీ జాబితా నుంచి తొలగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను సైతం కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే అన్నట్టు బీఆర్‌ఎస్‌ను విమర్శించడం ఆ పార్టీకే చెల్లిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ, అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా బీఆర్‌ఎస్ బీసీలకు సీట్లిచ్చిందని గుర్తు చేశారు.

# ఎంఐఎం ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

దీంతో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాషాయపార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది. అయితే, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ పార్టీ ఏఐఎంఐఎం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ప్రభావాన్నే చూపింది. పతంగి పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయగా.. ఒక స్థానంలో ఆప్ మెజారిటీ తగ్గింది. ముస్లింలు అధికంగా ఉండే మరొక స్థానంలో ఓట్లు చీలిపోవ టంతో బీజేపీ సులువుగా విజయం సాధించగలిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి ఏఐఎంఐఎం పోటీ చేసింది. ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేదు. అయితే, ఈ పార్టీ పోటీ చేయటం మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీకి కలిసి వచ్చింది. మైనారిటీ ఓట్లను ఏఐఎంఐఎం చీల్చటం ద్వారా అది కాషాయపార్టీకి లాభాన్ని చేకూర్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపింది. ఓఖ్లా నుంచి షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్, ముస్తాఫాబాద్ నుంచి తాహిర్ హుస్సేన్‌లను రంగంలోకి దింపింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఏఐఎంఐఎం మూడో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్‌ను నాలుగో స్థానానికి వెళ్లేలా చేసింది.

# అణు చట్టాల సవరణ

(మొదటి తరువాయి)

కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ ప్రకటన ఆ రెండు దేశాల అణు ఇంధన కంపెనీలకు ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే వాటి ప్రాజెక్టుల విషయంలో గత పదిహేను సంవత్సరాలుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చట్టపరమైన చిక్కులే దీనికి కారణం. 2015లో చేసిన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరికి ఈ నెల 1న బడ్జెట్ సమర్పణ సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన పూర్తి భిన్నంగా ఉంది. మహారాష్ట్రలోని జైతాపూర్ వద్ద ఆరు ఈపీఆర్ 1650 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి 2009తో ఎలక్ట్రిసైట్ డి ఫ్రాన్స్ (ఈడీఎఫ్)తో అవగాహనా ఒప్పందం కుదిరింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వూరులో ఆరు ఏపీ 1000 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కంపెనీ (డబ్ల్యూఈసీ)తో కూడా 2012లో ఎంఓయూ కుదిరింది. అయితే చట్టపరమైన అవరోధాల కారణంగా రియాక్టర్ల నిర్మాణం ముందుకు సాగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అడుగు ముందుకు పడుతుందని చెబుతున్నారు. లక్ష్య సాధన కోసం ప్రైవేటు భాగస్వామ్యం తప్పనిసరి అని, అందుకే అణు ఇంధన చట్టాన్ని, అణు నష్టానికి సంబంధించిన పౌర బాధ్యతా చట్టాన్ని సవరించాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు విపత్తు సంభవించినప్పుడు జరిగే నష్టానికి బాధితులకు పరిహారం అందేలా చేయడం ఈ చట్టం ఉద్దేశం. అంతేకాక ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహించాలో కూడా చట్టం నిర్దేశిస్తుంది. చట్టంలోని ఈ నిబంధనల కారణంగా విదేశీ కంపెనీలు మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వెనుకాడుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అందుకే వీటిని సవరించాలని నిర్ణయించామని అంటోంది. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2033 నాటికి ఐదు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (ఎస్ఎంఆర్)తో ఉత్పత్తి ప్రారంభించడానికి రూ.20,000 కోట్లు కేటాయించింది.

# 14 మున్నూరు కాపు సర్వ సభ సమావేశం ఘనంగా నిర్వహించారు



మున్నూరు కాపు కేసముద్రం పట్టణ అధ్యక్షులుగా ఆగే రాము



**-నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది**

**-మున్నూరు కాపు కేసముద్రం పట్టణ అధ్యక్షులుగా ఆగే రాము**

**కేసముద్రం, ఫిబ్రవరి 9, (తరంగాలు)** మున్నూరు కాపు కేసముద్రం పట్టణ సంక్షేమ సంఘం 14వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఆదివారం రాజలింగం తోట నందు జరిగింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి, మండల సంక్షేమ సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి , రావుల మురళి గుంజపోడుగు కొమ్మన్న, నల్ల కిరణ్, పిన్ని రాము, ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీకి అధ్యక్షులుగా ఆగే రాము,ఉపాధ్యక్షులు గుంజపోడుగు రాజశేఖర్ ,బనిశెట్టి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా గొట్టం సుభాష్ సహాయ కార్యదర్శిగా పూజల సతీష్, దబ్బేటి సంతోష్ కోశాధికారిగా పూజారి అమరేందర్ లను ఎన్నుకోవడం జరిగింది . అనంతరం ఇటీవల రీజనల్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులుగా నియమితులైన రావుల మురళి గారిని సంఘం ఘనంగా సన్మానించింది .ఈ కార్యక్రమంలో గుంజపోడుగు శ్రీనివాస్ ,ముత్యాల శివకుమార్, గొట్టం లక్ష్మీనారాయణ, తోట మధుసూదన్, సుందరి వెంకన్న, తరాల వెంకన్న రేణికుంట్ల సుధాకర్, దల్వాయి శ్రీనివాస్, తరాల సుధాకర్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ





**-ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత**



**గణపురం,ఫిబ్రవరి 09 (తరంగాలు):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. ఈనెల 26 నుండి 28 వరకు శివరాత్రి మహోత్సవాలు ఆలయంలో నిర్వహించనుండగా గత 13 సంవత్సరాలుగా ఆలయ పోషకులుగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్న పరకాల వాస్తవ్యులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు ఆదివారం ఆలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి మఠం నాగరాజు ఆవునూరి మఠం శివ కుమార్ లు, కోటగుళ్ళు ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి మహోత్సవాలకు ముందు కళ్యాణ పత్రికను డాక్టర్ దంపతులకు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యోదయ వాకర్ అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సూర్యోదయ వాకర్ అసోసి యేషన్ సర్వసభ్యుల సమావేశం స్థానిక హై స్కూల్ గ్రౌండ్ నందు ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు చేయడం జరిగింది. ముఖ్యంగా వైద్య, క్రీడా, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అనంతరం పూల నాగయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది." కార్యవర్గం "అధ్యక్షులుగా మోరిగాడి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బందెల సుభాష్, అంగడి ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శిగా షరాబు సంతోష్, సహాయ కార్యదర్శిగా న్యాతగాని మల్లికార్జున్, కోశాధికారిగా బోడ పట్ల శ్రీశైలం, గౌరవ సలహాదారులుగా మంగ నరసింహులు, పుట్ట మల్లేష్, గిరిరాజు వెంకటయ్య, కొలుపుల హరినాథ్, ఎమ్మెస్ విజయ్ కుమార్, యంబ నరసింహులు, మాదాస్ జోసెఫ్ , పూల శ్రావణ్ కుమార్, ముదికొండ శ్రీకాంత్, పత్తి వెంకటేష్, మొరిగాడి వెంకటేష్, ఎంపికయ్యారు. సమావేశ అనంతరం ఎన్నికైన సభ్యులచే ఎన్నికల అధికారి అయిన పూల నాగయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం కార్యవర్గ సభ్యులకు, ఎన్నికల అధికారికీ సభ్యులచే సన్మానం చేయడం జరింగింది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు ఆత్మకూరు(ఎం) మండలంలో విజయోత్సవ ర్యాలీ





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలిచినందుకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజోత్సవ ర్యాలీ, మిఠాయిల పంపిణీ మరియు బాణాసంచ కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల్ల ప్రశాంత్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడ్ మహేష్, భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, రేగటి మచ్చగిరి, బబ్బూరి శివలింగం గౌడ్, కొత్త భాస్కర్ రెడ్డి, పొడుగు వెంకటేశం, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ గజ్జెల్లి మధు, నాయకులు గడ్డం స్వామి, సూర్య, డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలోని ఎన్ కే కన్వెన్షన్ లో కాంగ్రెసు పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమం

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు ఎన్ కే కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నానని, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అందిస్తామని, ప్రజలను కొన్ని పార్టీలు అయోమయానికి గురి చేస్తున్నాయని, రాజపేట మండలం ఒక క్రమశిక్షణగల నాయకత్వంతో ముందుకు వెళ్తున్నామని ఏదేమైనా ఆలేరు అభివృద్ధి నా ఆకాంక్ష అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గ, మండల ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో సండే సందడి

**-వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులు**

**-ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన పర్యాటకుల తాకిడి**





**గణపురం,ఫిబ్రవరి09 (తరంగాలు)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం వివిధ జిల్లాల నుండి పాఠశాల విద్యార్థులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు బస్సులు వ్యాన్ల లో కోటగుళ్ళకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆలయ చరిత్రను శిల్పసంపద విశిష్టతను తమ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మంగపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఎంఈఓ పి.మేనక ఉపాధ్యాయ బృందం వారి విద్యార్థులతో కలిసి కోట గుళ్ళ నుసందర్శించారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో వంగపల్లి గ్రామంలో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ

### పంపిణీ చేసిన బిజెపి నాయకులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోన పటాకులు కాల్చి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 19 రాష్ట్రాలలో రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ విజయం సాధించగా ఎనిమిది రాష్ట్రాలలో ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఇండియా కూటమి అధికారంలో ఉన్నది అంటే ఢిల్లీ కైవసం చేసుకున్నది. ఢిల్లీ అజ్ఞాతవాసంలో ఉన్న రాజధానిని శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఇప్పుడు వెలుగులోకి తీసుకొచ్చింది. చీపురుగట్టను చెత్తబుట్టిలో వేసింది. కమల దళం దమ్ము చూపించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జండా ఎగర బోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతు భరత్, సీసా వెంకటేష్, కొట్టురు శివశంకర్, శనిగ బాలకృష్ణ, నరసింహ గౌడ్, నవీన్, మహబూబ్ పేట్ మాజీ బూతు అధ్యక్షులు జంగయ్య, సంతోష్, ప్రేమ్, రాజు, బాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలుకి పూర్వ విద్యార్థులఆర్థిక చేయూత



**గణపురం, ఫిబ్రవరి 09(తరంగాలు):** గణపురం మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి స్నేహితురాలు బండి శ్రీలతకు ఆమెతో కలిసి చదువుకున్న 1994-95 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.5 వేలను ఆదివారం అందజేశారు ఆమెకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్ గిట్ల తిరుపతి లింగంపల్లి చందర్ రావు దేవి శెట్టి రామకోటయ్య బూర రాజగోపాల్ గౌడ్ కరుణాకర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఆదివారం రోజున ఉమ్మడి నల్గొండ జిల్లా క్రీడోత్సవాల సందర్భంగా కూరెళ్ళ క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ అన్నదానం కార్యక్రమం చేపట్టినా క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులను వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు క్రీడాకారులు ప్రశంసించారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 09 (తరంగాలు)** నేడు (అనగా) ఫిబ్రవరి 10, సోమవారం, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,ఎన్నికల కోడ్, ఎమ్మెల్సీ, ఎన్నికలు నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు,కావున ప్రజలు గమనించి ప్రజా వాణి దరఖాస్తులతో ఈ సోమవారం కార్యాలయంకురావద్దని సూచించారు.

# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడు కాసాని









**-పేదల ఇళ్ల స్థలాల పోరాటాలకు మార్గదర్శి కాసాని**

**-కాసాని స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్ పోరాటాలు**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**


**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 9(తరంగాలు):** ప్రజా సమస్యలపై పనిచేయడంలో అలుపెరగని పోరాటయోధుడు కాసాని ఐలయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఆదివారం స్థానిక మంచి కంటి భవన్లో అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది . ముందుగా కాసాని చిత్రపటానికి పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు శత్రువుల నుండి భౌతిక దాడులు సైతం ఎదుర్కొన్నాడని అన్నారు. తన యావత్ జీవితాన్ని పార్టీకి ప్రజలకి అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు. ఇళ్ల స్థలాల పోరాట్లో జైలుకు వెళ్లి పేదలకు భూమి పంచేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించడాని అన్నారు. ప్రస్తుతం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఐలయ్య పేదల తరపున పోరాడుతూనే ప్రజల మధ్యలో తన ప్రాణం పోవాలని కోరుకున్నాడని అదేవిధంగా తన తొలి శ్వాస విడిచే వరకు కూడా పోరాటాల్లో భాగస్వాములు అయ్యారని ఆయన గుర్తు చేశారు. తన అనారోగ్య సమస్యలను సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో ప్రజల తరపున పోరాటంలో వినలేని కృషి చేశారని ఆయన కొనియాడారు.పేదల పక్షాన పోరాటమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.సిపిఎం పార్టీ పెద్దదిక్కును కోల్పోయిందికాసాని ఐలయ్య మరణంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్క్సిస్టు పార్టీ పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన మృతి జిల్లాకు ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు భూ పోరాటాలకు ఐలయ్య సదా మార్గదర్శిని ఆయన బాటలో భవిష్యత్తు పోరాటాలు నిర్మించడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. వామపక్ష ఐక్యతకు కాసాని కృషి కొత్తగూడెం నియోజకవర్గంలో వామపక్షాల ఐక్యతకు కాసాని ఎనలేని కృషి చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి కాసాని అని కొనియాడారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పక్షాలు అభిమానించే ఏకైక వ్యక్తి కాసాని అని పేర్కొన్నారు. కాసాని మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ప్రముఖ న్యాయ వాదులు పుల్లయ్య నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమ నాయకులు తొగరి రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి.వీరన్న ఎస్ లక్ష్మి నందిపాటి రమేష్ సీనియర్ నాయకులు ఎంవీ అప్పారావు కే హెచ్ ప్రసాద్ కే.సమ్మయ్య రాజారావు విజయగిరి శ్రీనివాస్ అభిమన్యు నాగకృష్ణ సూరం ఐలయ్య జునుమాల నగేష్ ప్రమోద్ ఇందిరా ఎన్ ఎస్ రాజు ఏంఎస్ ప్రకాష్ నరసింహారావు వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతే విజయాలే





**-డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ ప్రోడక్ట్ మేనేజ్మెంట్ ఎట్ వెలాసిటీ క్లినికల్ రీసెర్చ్ యూఎస్ఏ ఎంఎస్.శ్వేత**







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 9(తరంగాలు):** పోటీ ప్రపంచంలో ఉన్నంత శిఖరాలకు ఎదగాలంటే విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ ప్రోడక్ట్ మేనేజ్మెంట్ ఎట్ వెలాసిటీ క్లినికల్ రీసెర్చ్ యూఎస్ఏ ఎంఎస్.శ్వేత అన్నారు. స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆదివారం "రైజ్ అండ్ షైన్ అన్లీషింగ్ ది పవర్ విత్ ఇన్" అంశం మీద సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతులు విద్యార్థులు తమలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తెరిగి వాటిని మెరుగుపరుచుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేసుకుంటూ ఉండాలని సూచించారు. విద్యార్థినులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు సాగే క్రమంలో మానసిక స్థైర్యాన్ని పెంపొందింప చేసుకుంటూ లక్ష్య సాధనలో అవరోధాలను అధిగమిస్తూ విలువలతో కూడిన ఆశయాలను నాయకత్వ లక్షణాలను కలిగి సాంకేతిక నైపుణ్యాల వృద్ధితో నియమ బద్ద ప్రణాళికతో వ్యవహరిస్తే ఎంచుకున్న రంగంలో విజయాల బాటన పయనించవచ్చని తమ స్వీయ అనుభవాన్ని జోడించి వివరించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జీ.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని గావించి గురువుల ప్రోత్సాహంతో వ్యక్తిగత నిబద్ధతతో అతి చిన్న వయసులోనే నేడు అంతర్జాతీయ స్థాయిలో టాప్ 50 బిజినెస్ లీడర్స్ లో ఒకరిగా నిలిచిన శ్వేతా తమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థిని అవటం సింగరేణి సంస్థకే ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ శ్వేతా లాంటి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల గురించి తెలుసుకుంటూ ప్రేరణ పొంది ఉన్నత స్థానాల్లో నిలవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఏ స్థితిలోనైనా ఫలితం ఏదైనా సానుకూల దృక్పథం కలిగి ముందుకు సాగుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమినార్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి. శైలజ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ





## -ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 9(తరంగాలు) ఖమ్మం :**
రాత్రనక పగలనక మారుమూల ప్రాంతాల ప్రజలకు గ్రామీణ వైద్యుల గుర్తింపు విషయంపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తానని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గ్రామీణ వైద్యులకు హామీ ఇచ్చారు. సేవా భావంతో వైద్యం చేసే గ్రామీణవైద్యుల సమస్యలను పాలకులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం బైపాస్ రోడ్డులోని క్రిష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వ్యవహరించినవారు. వ్యవహరిస్తున్నవారు సైతం గ్రామీణ వైద్యుల దగ్గరే వైద్యం చేయించుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలతో మమేకమై ఇంటికే వచ్చి వైద్య చేసే గ్రామీణ వైద్యులసమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తమ సమస్యల సాధనకోసం కషిచేస్తున్న గ్రామీణ వైద్యులకు తమ అండదండలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులపై గాయకుడు అజయ్ పాడిన పాటల సీడీని, గ్రామీణ వైద్యుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బెల్లంకొండ మోహన్, వెంకటనారాయణ, శంకర్, లెక్కల నగేష్, రవిందర్, న్యాయవాది మేకల సుగుణారావు, టీఆర్ ఎస్ నాయకులు బెల్లం వేణు, డా:పరుచూరి వెంకటేశ్వర్లు, డా:హర్షిత, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎ.వెంకటచారీ, ఎన్ మణికుమార్, జి.వెంకటరామయ్య, ఎన్.సుదర్శన్, ఐ.నాగరారు, బి.వెంకటేశ్వర్లు, టి.రాము, కె.రాములు, బి.క్రిష్ణమూర్తి, ఎల్.శ్రీనివాసరావు, దొడ్డ పౌల్ రాజు, టి.జోషఫ్, ఎస్కే.వలి, బి.బాష్కర్, వెంకటరమణ, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





-ఎమ్మెల్యే డా. మురలీ నాయక్
-కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం
-ఎస్సారెస్పీ నీళ్లను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
-ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కెనాల్ లో ఉన్న మట్టి తొలగింపు
-ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే రేవంత్ సర్కార్ ధ్యేయం

**కేసముద్రం, ఫిబ్రవరి 9, (తరంగాలు)**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు డిబిఎం40 కెనాల్ కాల్వ ద్వారా మహబూబాబాద్ జిల్లాకి రావాల్సిన నీరు కెనాల్ కాలువల ద్వారా రావల్సిన నీరు మట్టితో నిండి ఉండడం తో నీరు రాక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్, వెంట మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కేసముద్రం, నెల్లికుదురు మండలల నాయకులను, రైతులను వెంట పెట్టుకొని తీగరాజుపల్లి వద్ద ఉన్న కాకతీయ మైన్ కెనాల్ నీ పరిశిలించారు. అక్కడ నుండి కెనాల్ వెళుతున్న మార్గం సీతారాంపురం, ఎలుగురు, గుండా వచ్చే కెనాల్ నీ పరిశీలించి తిమ్మాపూర్ వద్ద ఉన్న గేట్ వద్దకు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి సంఘటన స్థలాన్ని పిలిపించి గేట్ నీ లిఫ్ట్ చేపించి వట్టివాగుకు నీటిని విడుదల చెపించడం జరిగింది. నెల్లికుదూరు మండలంలోని దిగువ ప్రాంతాలలో ఉన్న పంట పొలాలకు నిరు చేరడం లేదని చెప్పడం తో అదే విధంగా నెక్కొండ మండలం గుడ్లకుంట గ్రామాల నుండి వచ్చే కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కాలువలు నిండిపోయిన మట్టిని తన సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల మేర ఉన్న కెనాల్ కాలువలో మట్టిని తీపిస్తానని రెండు రోజుల్లో ఆ నీరు దిగువన ఉన్న పంట పొలాలకు చేరేలా చూస్తానని తెలిపారు. రైతులకు నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వాన్ని ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు, కాలువలని బిఆర్ఎస్ వాళ్లు వారి లబ్ధి కోసం వాడుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రతి ఒక్క సాగునీరు , త్రాగునీరు ప్రాజెక్టులు, కెనాల్ కాలువలు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించినవే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందనీ అంతేకాకుండా పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు భరోసా నిచ్చారు. ఎమ్మెల్యే వెంట కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, రవాణా శాఖ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పి ఎసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్ మిట్టగడుపుల యాకూబ్, అజ్మీర్ రమేష్, జాటోత్ రమేష్, ఎర్రంశెట్టి అశోక్, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు పట్టు వస్త్రాలు పెట్టిన బొడ్డుపల్లి ఉపేంద్రం, రజిత దంపతులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9, (తరంగాలు)**
మా ఆత్మీయ మిత్రుడు నల్లు సుధాకర్ రెడ్డి మౌనిక దంపతుల ఏకైక కుమార్తె చి,,ల,,సౌ,,సుప్రజ రెడ్డి వివాహం ప్రవీణ్ తో అంగరంగ వైభవంగా శుక్రవారం తారీఖున జరగగా నేడు నూతన దంపతుల పట్టు వస్త్రాల కొంగులో కట్టిన ఒడిబాల బియ్యం పరవన్నం ఒండించిన కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, రజిత దంపతులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మాధురి దంపతులు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య ,లక్ష్మిదంపతులు. దితరులు పాల్గొన్నారు



# కన్నుల పండుగగా సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## హాజరైన టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

## -ప్రొఫెసర్ కోదండరాం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి త్యాగాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం మేడిపల్లిలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ మహిళలకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్యమకారుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం ఆమోదించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేసి ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం మిగతా రాయితీలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపోల్ రామ్ రెడ్డి, కోశాధికారి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, గోగు శ్యామల ప్రసంగించారు. ఈ సమావేశంలో అంజలి, భోగే పద్మ , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వంటి రమేష్, ధనలక్ష్మి, ఏ స్వామి, గోపాలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,గుడిపూడి పరామర్శ



**రాయపర్తి,09ఫిబ్రవరి,తరంగాలు**
బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గ్రామ పెద్దలు గూడెల్లి వెంకన్న ఆదివారం గుండెపోటుతో మరణించగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, లేతాకుల సుధాకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, రవి నాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో గల సహృదయ అనాథ ఆశ్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించి అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, భవాని యూత్ అసోసియేషన్ సభ్యుడు మొహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కలసిన తిడుగు గ్రామస్తులు



**రాజఘర్గడ్ ప్రతినిధి , ఫిబ్రవరి 9 (తరంగాలు) :** మండలంలోని తిడుగు గ్రామ యువకులు, నాయకులు ఆదివారం గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు రోడ్డుకు ఇప్పటికే తాత్కాలిక మారమ్మత్తులు చేపట్టినట్లు, శాశ్వత బీటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే మంజూరు వస్తుందని తెలిపారు. గ్రామంలో ఓపెన్ జిమ్, అంతర్గత సిసి, రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి సైతం అతిత్వరలోనే మంజూరు హామీ ఇచ్చారు. దింతో గ్రామ యువకులు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్టి రవి గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు ఫిబ్రవరి 9 చెన్నారావుపేట** మండలం జోజిపేట నారాయణ తండా కు చెందిన లావుడ్య చందు-కవిత దంపతుల కుమారుడు తరుణ్-వెన్నెల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబోజు నవీన్ కి 10వేల ఆర్థిక సహాయం

### కూరెళ్ళ స్పోర్ట్స్ లవర్స్ ఆధ్వర్యంలో



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో కూరెళ్ళ స్పోర్ట్స్ లవర్స్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో యాక్సిడెంట్ అయిన అంబోజు నవీన్ కి పదివేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ లవర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజానికి మాదిరి:ఫాదర్ ముంగమూరి దేవదాసు

-ఆధ్యాత్మిక మార్గదర్శి విద్యావేత్త సంఘ సంస్కర్త
-రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ప్రార్ధనలు
-దేవదాస్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
-బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్:జె.శామ్యేల్ కిరణ్





**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 9(తరంగాలు) ఖమ్మం :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజానికి ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్య మార్గదర్శకంగా నిలిచారని కాకాని స్వస్థిశాల నిర్వాహకులు,బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ అన్నారు.గుంటూరు జిల్లా పెదకాకాని తో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాలలో మానవాళికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన గౌరవనీయమైన ఆధ్యాత్మిక నాయకుడు,బైబిల్ మిషన్ వ్యవస్థాపకులు దైవజనులు ఫాదర్.ముంగమూరి దేవదాసు జ్ఞాపకార్థ కూడిక ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ మాట్లాడుతూ ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్య 1840 లో తూర్పు గోదావరి జిల్లా,కడియం మండలం జేగురుపాడు గ్రామంలో యోనా,సత్యవతమ్మ లకు జన్మించారని చెప్పారు. 1960 సంవత్సరం ఫిబ్రవరి 9వ తేదీన గుంటూరు బేతేలు గృహంలో తుది శ్వాస విడిచారన్నారు. సన్మార్గంలో నడవడానికి మానవాళికి దిశ నిర్దేశం చేశారన్నారు. జీవితకాలంలో అనేక అద్భుతాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి దైవ మరియు మానవ మన్ననలు పొందారని తెలిపారు.సిరిని ఎప్పుడూ తాకకుండా, పరిశుద్ధ బ్రహ్మచారిగా,యోగిగా జీవితాన్ని గడుపుతూ,భక్తుల ప్రార్థనలను భగవంతుని చెంతకు చేర్చి, వారి జీవిత లక్ష్యాలను సాధించడంలో సహాయపడే గొప్ప వనరుగా ఉన్నారని తెలిపారు.అసంఖ్యాక వ్యక్తులకు ఆశాజ్యోతిగా,స్ఫూర్తిగా నిలిచారు.నిస్వార్థ సేవ,కరుణ,వివేకం అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టాయి అని ఆయన గొప్పతనాన్ని వివరించారు.రాజమండ్రిలో మిషనరీల వద్ద విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారని, ఆంగ్లం,సంస్కృతం, తెలుగు భాషల్లో మంచి ప్రావీణ్యం సంపాదించారని వివరించారు.విద్యాభ్యాసం తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారు.ఆయా భాషలపై ఉన్న పట్టుతో ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు రచించారు.కర్ణాటక,హిందూస్తానీ రాగాలతో,సులభమైన చందస్సుతో రచించిన కీర్తనలు నేటికీ ప్రాచుర్యంలో ఉన్నాయి. ఆయన రచనలపై పలు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు నేటికీ జరుగుతున్నాయి. క్రైస్తవ బోధనల కోసం మ్యాజిక్ లాంతరును ఉపయోగించారు.గ్రామాల్లో, తీర్థయాత్రల ప్రాంతాల్లో బొమ్మలు చూపిస్తూ బోధనలు చేసేవారు. క్షయ,కలరా,మసూచి వంటి వ్యాధుల బారిన పడిన వారికి తన ప్రార్థనల ద్వారా స్వస్థత చేకూర్చేవారు. ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన వారు నేడు దేశ, విదేశాల్లో ప్రముఖ హోదాల్లో ఉన్నారు.ఏ మతమును, ఏ వ్యక్తిని ద్వేషించకూడదు, దూషించకూడదు అని బోధించారు."దేవుడు మీతో చెప్పినది చేయుడి" అనే సిద్ధాంతంతో 1938 లో బైబిల్ మిషన్ను స్థాపించారు.గుంటూరులోని బేతేలు గృహం ప్రపంచంలోని బైబిల్ మిషన్ సంఘాలకు కేంద్ర బిందువుగా ఉంది.1949 లో పెదకాకానిలో స్వస్థిశాల ను ఏర్పాటు చేశారు.ఇక్కడ ప్రతి సోమవారం స్వస్థత ప్రార్ధనలు,ప్రతి రెండో శనివారం ఉపవాస ప్రార్ధనలు నేటికీ జరుగుతున్నాయి.ఫాదర్ దేవదాసు జీవించిన కాలంలో బేతేలు గృహ ఆవరణలో మహోత్సవాలు జరిగేవి.1995 నుండి నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట మహోత్సవాలు జరుగుతున్నాయి.ఫాదర్ ముంగమూరి దేవదాసు కి భాషా వరము, స్వస్థపరచుట, ప్రవచన వరం,దయ్యములను వెళ్లగొట్టుట, ఆశీర్వాదాలు అందించుట వంటి ప్రత్యేక వరములు ఉండేవి. దేవుని ప్రియ శిష్యుడుఫాదర్. ముంగమూరి దేవదాసు అయ్య ఆధ్యాత్మిక సేవలు అందించి ప్రజలను చైతన్యవంతులను చేశారు.ఆయన దేవుని ప్రియ శిష్యుడిగా నిలిచారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవ చేస్తున్నామని, ఆదర్శనీయమైన క్రైస్తవ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దైవజనులు దేవదాస్ అయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ కోరారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా ప్రాంతాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కూటములలో బైబిలు మిషను వైస్ ప్రసిడెంటు రెవరెండ్ పి.జాన్ దేవదాసు,సెక్రటరీ రెవరెండ్ కోట్ల ప్రశాంత్ కుమార్,జాయింట్ సెక్రటరీలు రెవరెండ్. డి. సుధాకర్ ,రెవరెండ్.ఆగమనరావు, రెవరెండ్ .రవి,గవర్నింగ్ బాడీ సభ్యులు,రెవరెండ్లు, యాజకులు, సేవకులు, సేవకురాండ్రు, అభిమానులు, తదితరులు

# చలో ఢిల్లీ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పిలుపు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 09 (తరంగాలు)** ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు.గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 28న చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనం అవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తి కి కలుగుతున్న అపార నష్టాల పై ఫిబ్రవరి 28న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనార్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధాని అమలు చేస్తున్న విధానాల మూలంగా కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అకాశానికి పెరుగుతున్నాయ అన్నారు. వారి ప్రయోజనాల కోసమే నేడు కేంద్రంలో ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తూ కార్పొరేటర్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇతర అనేక సమస్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను చేపట్టనున్నామని ఆయన అన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 10, నుంచి 25 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను సంఘటిత పర్చనున్నామని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, డివిజన్ నాయకుడు కందాల రంగయ్య, తో పాటు యాకయ్య రాజు వెంకన్న సతీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు....

# బొడ్రాయి (గ్రామదేవత) వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 09 (తరంగాలు)** మహబూబాబాద్ బొడ్రాయి (గ్రామ దేవత) ద్వితీయ వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ఉన్న బొడ్రాయి (గ్రామ దేవత) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు 12 వ తేదిన ఘనంగా నిర్వహించబోతున్నారు.కావున వాటి ఒక్క ఏర్పాట్ల పై ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ బొడ్రాయి కమిటీ సభ్యులతో చర్చించి ఏర్పాట్లు త్వరగా పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని వారికి అసౌకర్యాలు కలగకుండా చూడాలని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ముఖ్యంగా మహిళకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, వెంట. పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బొడ్రాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కాళేశ్వరంలో ఘనంగా మహా కుంభాభిషేకం







-ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్

-ముగిసిన మూడు రోజుల ఉత్సవాలు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 09, (తరంగాలు):**
గోదావరి ప్రాణహిత సరస్వతి నదుల త్రివేణి సంగమం మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం 10:42 సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుండి 9వ తేది వరకుమూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు.శత చండీ పారాయణం, సహస్రఘట్టాభి షేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠం తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంబాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర దేవదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అన్ని శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బైక్ కొనివ్వలేదని కుమారుడి ఆత్మహత్య



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 9(తరంగాలు) ఖమ్మం :**
అశ్వారావుపేట:తల్లి బైక్ కొనివ్వలేదని కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అశ్వారావుపేటలో చోటుచేసుకుంది.అశ్వారావుపేట ఫైర్ కాలనీకి చెందిన చీకటి స్వామి(20) గత కొన్ని రోజులుగా బులెట్ బైక్ కొనివ్వాలని తల్లిని అడుగుతున్నాడు. ఆదివారం ఖర్చులకు డబ్బులు అడిగాడు.తల్లి ఇవ్వకపోవడంతో మనస్తాపం చెంది,క్షణికావేశంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా. భూక్య మురళీ నాయక్ దంపతులు



-నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న

మహబూబాబాద్ శాసన సభ్యులు

-డా.భూక్య మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9, ( తరంగాలు)**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ ఈదుల పూసపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూపటి వినయ్ గౌడ్-స్పందన గార్ల పుత్రిక చిఎఎ నక్షత్ర కు నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా. భూక్య మురళీ నాయక్ దంపతులు,ఈ కార్యక్రమానికి. జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల పార్టీ నాయకులు, మండల యూత్ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి





**-మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-స్నాన ఘట్టాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన మంత్రి సీతక్క**
**-వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**





**ములుగు ప్రతినిధి, 9ఫిబ్రవరి, తరంగాలు :** భక్తులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు.తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు.మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించారు.అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులతో సమావేశమైన అనంతరం సీతక్క మాట్లాడుతూ ఈ నెల 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని డభారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని మంత్రి సూచించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం ఉమామహేశ్వర ఆలయంలో శివస్వాముల మహా పడి పూజ



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ సహకారంతో ఆదివారం అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజలు ప్రధాన గురుస్వామి చంద్రప్రకాష్ (చందు గురుస్వామి) ఆధ్వర్యంలో నిర్వహించారు.
ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజ కార్యక్రమానికి ముద్దాపురం దేవి దత్, వివిధ సన్నిధానాల నుంచి గురుస్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేసి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శివ స్వాముల శివ నామస్మరణతో సురారం ఉమామహేశ్వర స్వామి ఆలయం మారుమ్రోగింది.ఈ సందర్భంగా చందు గురుస్వామి ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రాముఖ్యతలు విశిష్టతలను గురించి వివరించారు. శివుడు, శంకరుడు, పరమేశ్వరుడు, రుద్రుడు, భోలేనాథ్, ముక్కంటి ఇలా ఎన్ని పేర్లో ఆ జంగమయ్యకు అని, చేతిలో శూలం.. మెడలో సర్పం, పులిచర్మం కట్టుకుని ఒళ్లంతా బూడిద పూసుకుని ఎప్పుడూ ధ్యానంలో మునిగిపోయే ఆదియోగి అణువణువుకు ఓ చరిత్ర ఉందని పురాణాలు చెబుతున్నాయని , శివుడు ఆద్యంతాలు లేని వాడు, అతిశయించువాడు రూపాతీతుడని, శివుడు జననమరణాలుకు అతీతుడని, కాలతీతుడు అనగా కాలమునకు వశము కానివాడని, అందుకే సదాశివుడు అంటామని గురుస్వాములు తెలిపారు. శివుడి మూర్తి రూపంలో, లింగ రూపంలోనూ పూజిస్తామని, కానీ లింగ రూపమే అందులో ప్రధానమైందిగా భావిస్తామని, ప్రతి లింగంలో శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకంతో ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలువబడే పన్నెండు లింగాలు అత్యంత ముఖ్యమైనవిగా అనాది నుండి భావిస్తున్నారని గురుస్వాములు వివరించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు శివజ్యోతి ప్రతిరూపాలు, మహిమాన్వితాలని, ప్రతి హిందువుకి జీవిత కాలంలో ఏదో ఒక రోజు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలనే కోరిక ఉంటుందని, జోతిర్లింగము అంటే లింగం రూపంలో శివుడిని ఆరాధించే ప్రదేశమని, ఒక నమ్మకం ప్రకారం శివుడు ఉత్తరా నక్షత్రాణ ఒక రాత్రి ఈ భూమిపై అవతరించారని శివపురాణంలో చెబుతుందన్నారు. ఈ పూజలో నల్లగుట్ట సోమేశ్ యాదవ్ గురుస్వామి, చింతల్ జంగయ్య గురుస్వామి, మచ్చ బొల్లారం రవి గురుస్వామి, దుండిగల్ నుండి వీరేషం, శ్రీశైలం, రవి గురుస్వాములు, దేవేందర్ నగర్ హనుమంత్, బివి. రెడ్డి గురుస్వామి, బహదూర్ పల్లి భాస్కర్ గురుస్వామి, సన్నిధాన గురుస్వాములు రాజశేఖర్ చారి, ఎల్లం, వసంత్ రెడ్డి, వెంకటేష్, వీరేషం, శంకర్ రెడ్డి, శివ దీక్ష స్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి**





**రాయపర్తి,09ఫిబ్రవరి,తరంగాలు:** హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం గణేష్ కుంట తండా గ్రామంలో స్థానిక గ్రామ పెద్దలు వినతి మేరకు హనుమాన్ దేవాలయం లో కొన్ని అభివృద్ధి పనులకు చందా రూపంలో విరాళం అడిగిన వెంటనే స్పందించి త్వరలో విరాళం ఇస్తానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి,మునావత్ రవి నాయక్,కోలా సంపత్, ఎల్లస్వామి,రవి నాయక్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కుటుంబానికి నాయకుల పరమార్శ




**కేసముద్రం, ఫిబ్రవరి 9, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కిమా తండా కి చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,కేసముద్రం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,ఈ కార్యక్రమంలో వీరి వెంట రమణ,ఇస్లావత్,ఎర్రం శెట్టి అశోక్,నవీన్,రాజు తదితరులు ఉన్నారు.

# కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలిమహబూబాబాద్ లో

**-లోకో మోటివ్ పి ఓ హెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి**
**-రైల్వేలో తెలంగాణ ప్రాజెక్టులపై కేంద్రం నిర్లక్ష్యం తగదు కేసముద్రం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్**



**కేసముద్రం, ఫిబ్రవరి 9, (తరంగాలు)**
తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులపైన కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుంచడం సబబు కాదని నజీర్ అహ్మద్,అన్నారు దేశంలో అత్యధిక ఆదాయం తెలంగాణ నుండే వస్తుందని కానీ ఇక్కడ అభివృద్ధి పట్ల కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు విభజన హామీలో భాగంగా కాజీపేట కేంద్రంగా రైల్వే డివిజన్ తక్షణమే ఏర్పాటు చేయాలనీ అన్నారు. అత్యధిక గిరిజన జనాభా కల్గిన మహబూబాబాద్ జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ హామీ నెరవేర్చలేదని కాజీపేటలో స్థలం లేక ఆగిపోయిన లోకోమోటివ్ పి ఓ హెచ్ వర్క్ షాపు మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# హెడ్ కానిస్టేబుల్ కు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ సత్కారం




**వరంగల్,09ఫిబ్రవరి,తరంగాలు:**
హెడ్ కానిస్టేబుల్ ను వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఘనంగా సత్కరించారు.వరంగల్ పోచమ్మ మైదానం సమీపంలోని శివ సాయి మందిరం అర్చకుడి హత్య కేసుకు సంబంధించిన సాక్షులను,సాక్షాలను సమయస్ఫూర్తితో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి అత్యంత కీలకమైన పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఆదివారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించే విధంగా ఈ కేసు దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానం ఇచ్చిన ప్రతిష్టాత్మక తీర్పుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మట్టేవాడ సిఐ గోపి,మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం, ఎస్సైలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి,9 తరంగాలు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివారం 2005-06వరకు చదువుకున్న స్నేహితులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ,ప్రభ శౌరి,అసన్తీనా సత్యనారాయణ, హేమలత, పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులు రాం ప్రసాద్,నదీమ్,అశోక్,రఫీ, కల్పన,స్రవంతి,రమేష్,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 9( తరంగాలు ):** నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన దగ్గు సతీష్ రావు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సతీష్ రావు భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు,మాజీ సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, సీనియర్ నాయకులు సూరం రాజిరెడ్డి,నెక్కొండ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వంశీకృష్ణ,మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్, ఠాగూర్ కిషన్,గుండెబోయిన శ్యాంసుందర్, చౌటపల్లి అయిలయ్య,గుండెబోయిన రామకృష్ణ,మేకల వెంకటనారాయణ,కూనూరు నాగయ్య,బోయిని నరేందర్, భూక్య వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి అధికారం కలగానే మిగులుతుంది

**–టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్, 9ఫిబ్రవరి, తరంగాలు :** ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ బిజెపి నేతలు అధికారం కోసం సంబరపడుతున్నారని కానీ అది కలగానే మిగులుతుందని టీపీసీసీ గీతసెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ జోష్యం తెలిపారు. తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితుల దృశ్య బిజెపి అధికారంలోకి రాదన్నారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు బలహీన వర్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు మొదలగు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. కేంద్రంలోని బిజెపి, ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ ఒక్కటైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉంటారని వెంకట రమేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# నేడు జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్,9 ఫిబ్రవరి, తరంగాలు :** ఫిబ్రవరి 10వ తేదీ (సోమవారం) వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎమ్మెల్సీ ) టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు మరియు పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి





**-కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలి**
**-కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం**
**-ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీ లు అమలు చేసినం**
**-మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**గోవిందరావు పేట,9ఫిబ్రవరి, తరంగాలు :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రి సీతక్క కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం గోవిందారావుపేట మండల కేంద్రంలోని పీ ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు,కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసాం,2ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా బీసీ కమీషన్ ఏర్పాటు కులగణన చేశామన్నారు. రైతు కమీషన్ ఏర్పాటు విద్యా కమీషన్ ఏర్పాటు వైశ్య కార్పొరేషన్ రైతు కూలీలకు రైతు భరోసా సన్న వడ్లకు 500 బోనస్ సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. ఎస్సి వర్గీకరణ పూర్తి చేశాము.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాముఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం .అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము అని ఇలా అనేక పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకుపోవాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,09ఫిబ్రవరి,తరంగాలు:** అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాయపర్తి మండలం జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో రావుల తండా,జెతురం తండా నుండి భారీ ఎత్తున 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనిత,జాటోత్ కమలమ్మ,నేతావత్ కాంతి,అంగోత్ మంజుల,జాటోత్ సంగీత, మంజుల,మంజుల, విజయ, బోడి,మమత, సోనా, సత్యమ్మ,తార, భద్రమ్మ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్ఆర్ఆర్ ప్రతినిధి,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,గారే నర్సయ్య,ఐత రామ్ చందర్, ఎల్లస్వామి, కోలా సంపత్,జాటోత్ అనిల్,నేతావత్ శ్రీధర్,నర్సింహా, భద్రు,పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారం గ్రామ పంచాయతీలో ఎంపిటిసి బరిలో నాయిని శ్రీనివాస్ రెడ్డి

-బయ్యారం మేజర్ గ్రామ పంచాయితిలోని రెండు ఎంపీటీసీ లలో ఏదేని జనరల్ ఎంపీటీసీ స్థానం ఏర్పడుతే బరిలో నిలువబోతున్న

-బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9, (తరంగాలు)**
బయ్యారం లోని రెండు ఎంపీటీసీ లలో ఏదేని ఒక ఎంపీటీసీ జనరల్ రిజర్వేషన్ ఏర్పడితే ఎంపీటీసీ బరిలో నిలువబోతున్న వి న్నవించుకుంటున్న గత 9 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో మేజర్ గ్రామపంచాయితీలో గ్రామశాఖ అధ్యక్షులుగా కొనసాగుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతూ అధికార పార్టీ బెదిరింపులకు తట్టుకొని కాంగ్రెస్ పార్టీయే ప్రాన సమానంగా పని చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలని కండిస్తూ పార్టీ ఇచ్చిన ప్రోగ్రామ్స్ తుచా తప్పక పాటిస్తూ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అనే దృఢసంకల్పంతో పని చేశాను అవకాశ వాద రాజకీయనాయకులు వున్న ప్రస్తుత తరుణంలో నమ్మిన సిద్ధంతం కోసం పార్టీని నమ్ముకున్న నాకు గౌరవ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, అవకాశం కల్పిస్తారని కోరుచున్న డబ్బుల సంచులతో కనీస రాజకీయ అవగాహన లేని వాళ్ళు జనాల ముక్కు మొకం తెలియని వాళ్ళు జనం బాధ తెలియని వాళ్ళు ఎన్నికలలో నిలబడి గెలిస్తే ప్రజలకు ఒరిగేది ఏముంది నిత్యం ప్రజలల్లో వుంటూ వారి బాగోగులు చూసుకునే వారిని మీరు ఆశీర్వదిస్తారని నా దగ్గర ఓటుకు నోటు ఇచ్చుకునే స్తోమత లేకపోవచ్చు కానీ కష్టం వచ్చింది అని నాకు కాకితో కబురు పంపిన ఒక్క ఫోన్ కాల్ చేస్తే మీ దగ్గర వాళుతా కాబట్టి దయామయులైన గ్రామప్రజలు పెద్దమనసుతో నన్ను ఆశీర్వదిస్తారని ఆశ తో మీకు నాషిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్న.కాంగ్రెస్ పార్టీయే ప్రాణసమానంగా నమ్ముకున్న నాయిని శ్రీనివాస్ రెడ్డి, అన్నారు.

# చిన్నతనం నుంచి బాలికల్లో ధైర్యాన్ని నూరిపోయాలి

కాజీపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి



**కాజీపేట, 9ఫిబ్రవరి, తరంగాలు :**
చిన్నతనం నుంచి బాలికల్లో ధైర్యాన్ని నూరిపోయాలని కాజీపేట పోలిస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా ,ఇంకా ఏమైనా జరిగినా వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు.ఇంట్లో చెబితే తనను నిందిస్తారని బాలికలు భయపడొద్దు.లేదంటే ఆ సమస్య పెద్దగా మారే ప్రమాదం ఉంది.పిల్లలు చెప్పే విషయాన్ని తల్లిదండ్రులు సావధానంగా వినాలని,అంతే కానీ వారి మనసుకు కష్టం కలిగేలా మాట్లాడకూడదన్నారు.ఫిర్యాదు చేస్తే సమాజంలో ఏమనుకుంటారో అని తల్లిదండ్రులు కూడా భయపడొద్దని,ఆపద సమయంలో బాలికలు వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

# నాారాయణరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ ఆర్సీ,9ఫిబ్రవరి,తరంగాలు :**
శెట్టిపాలెం గ్రామానికి చెందిన బండారి నారాయణరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహానికి వెళ్లి నారాయణరావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.వారి వెంట కట్ట మల్లేష్ గౌడ్,కాట్రగడ్డ రాజగోపాల్రావు, యుగేందర్, హరిబాబు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నూతన వస్త్ర,పుష్ప ఫలంకరణలో చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు





-హాజరైన మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి, జిల్లా నాయకులు పరుపాటి

**రాయపర్తి,09ఫిబ్రవరి,తరంగాలు:**
నూతన వస్త్ర,పుష్ప ఫలంకరణ కార్యక్రమంలో చిన్నారిని బిఆర్ఎస్ రాయపర్తి మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై ఆశీర్వదించారు. రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల గురునాథం కూతురు నూతన వస్త్ర,పుష్ప ఫలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాయపర్తి మండల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,పిఏ సాంబయ్య,ఎస్ఆర్ఆర్ ప్రతినిధి,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, గారె నర్సయ్య,గజవెల్లి ప్రసాద్,ఐత రామ్ చందర్,పెరటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి,ముద్రబోయిన సుధాకర్, ఎల్లస్వామి, చందు రామ్,చందు సతీష్,కోలా సంపత్, రవి నాయక్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కోంజేటి పద్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నివాళి



**మిర్యాలగూడ ఆర్సీ, 9ఫిబ్రవరి, తరంగాలు :**
మిర్యాలగూడ పట్టణ పరిధిలోని రెడ్డి కాలనీ కి చెందిన కోంజేటి పద్మ దశదీన కర్మ పట్టణములోని హనుమాన్ పేట ఎల్ ఐ సి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే,మాజీ బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై పద్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట చిరుమామిళ్ల వేణుగోపాల్ రావు,చలసాని అర్జున్ రావు, కొ0జేటి మధుసూదన్ రావు,కొ0జేటి నరసింహ రావు, రాజేష్,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలి ఎన్నికల ఇంచార్జ్ లు ఎండి హన్ను బాయ్, సిలివేరు నరసింహ.



**తరంగాలు: యాదాద్రి భువనగిరి జిల్లా,**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు అధ్యక్షతన సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల ఇన్చార్జులుగా ఎండి హన్ను బాయ్, సిలివేరు నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జిలు మాట్లాడుతూ.. మునుగోడు అభివృద్ధి ప్రదాత, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ.. మనమందరము సమిష్టిగా పని చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త ..పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా మలచుకోవాలని కోరారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మునుగోడు ముద్దుబిడ్డ, మన ప్రియతమ నాయకులు, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి కుటుంబానికి, ప్రతి ఓటరుకు వివరించి చెప్పాలని, మన గ్రామంలో అభివృద్ధి జరిగింది అంటే అది మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ఈ మధ్య కాలంలో కరెంటు గాని, సిసి రోడ్లు గాని, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను గురించి కార్యకర్తలకు వివరించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికే అవకాశం ఉంటుందని అన్నారు. మన పార్టీ చేపట్టిన రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ మరియు ఈ మధ్యకాలంలో మన గ్రామానికి ప్రతిరోజు చౌటుప్పల్ నుండి వయ మల్కాపురం గ్రామం గుండా బస్సులు దిల్సుఖ్నగర్ కు వేయడం జరిగింది. ఇట్టి సదవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకునే విధంగా కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని కోరడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యులను అన్నింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, ఆందోల్ మైసమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ఈడుదుల హరి ప్రసాద్, రామస్వామి లచ్చిరెడ్డి, అంజాత్ ఖాన్, ఎస్ డి వహీదుద్దీన్ మరియు దేవాలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ కార్యవర్గం, మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు అత్యధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో పసిడి పథకాలు సాధించిన కాకతీయ స్కూల్ విద్యార్థులు



**వర్ధన్నపేట ,09ఫిబ్రవరి, తరంగాలు:**
కరాటే పోటీల్లో కాకతీయ స్కూల్ విద్యార్థులు పసిడి పథకాలు సాధించారు.నర్సంపేటలో జరిగిన జాతీయ ఆహ్వాన కరాటే చాంపియనషిప్ 2025 లో కాకతీయ స్కూల్ విద్యార్థులు 9 పసిడి పథకాలు,7 వెండి పథకాలు సాధించారు.బొంతల రిచిత,బాషబోయిన రిక్షిత, చెంగల నిత్య,చెన్న రిషిత,అయేషా కుష్లం,బండి సాంబరాజు,చెంగల ధర్మతేజ,బోయిన రిషికుమార్, ఎండీ సుఫియన్ లు బంగారు పథకాలు సాధించగా మ్యాదరబోయిన రోహిత్,బర్ల రాహుల్,చెంగల రేవంత్,పుల్ల సాక్షిత్,అనిమిరెడ్డి కీర్తిక రెడ్డి,సట్ల మనస్వి,బేతి నిత్య రజత పథకాలు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో నైపుణ్యం పొందేలా కృషి చేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పథకాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

# బిజినెస్

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలోనే బిల్ పేమెంట్ ఫీచర్..!




మెటా యాజమాన్యంలోని వాట్సాప్ త్వరలో తన ప్లాట్‌ఫామ్‌లో 'బిల్ పేమెంట్' ఫీచర్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక పేర్కొంది. ఈ ఫీచర్ కేవలం భారతీయ వినియోగదారుల కోసం ఉద్దేశించి రూపొందించారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తమ యూజర్లకు వాట్సాప్ మరింత రిచ్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా ఈ ఫీచర్‌ను రూపొందించారని తెలుస్తుంది. వాట్సాప్ ద్వారా ఇకపై ప్రజలు తమ యుటిలిటీ బిల్లులను చెల్లించే సదుపాయం ఉంటుంది. భారతదేశంలోని 500 మిలియన్లకు పైగా వాట్సాప్ యూజర్లకు ఇది చాలా పెద్ద అప్‌డేట్ అని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ యూజర్ల లేటెస్ట్ బీటా వెర్షన్‌లో పరీక్షల దశలో ఉంది.వాట్సాప్ బిల్ పేమెంట్ ఫీచర్ ద్వారా యూజర్లు విద్యుత్ బిల్లులు, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్‌లు, ఎల్‌పీజీ గ్యాస్ చెల్లింపులు, వాటర్ బిల్స్, అద్దె చెల్లింపులు, ల్యాండ్‌లైన్ బిల్లులు వంటి చెల్లింపులను వాట్సాప్ యాప్ ద్వారానే చేసే సౌలభ్యం ఉంటుంది. ముఖ్యంగా సాధారణ స్థాయి వినియోగదారులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ బిల్ పేమెంట్ ఫీచర్ రూపొందించారని నిపుణులు వివరిస్తున్నారు. వినియోగదారుల కోసం వాట్సాప్‌లో ఈ ఫీచర్ అందరికీ అందుబాటులోకి వచ్చే సమయానికి బిల్లు పేమెంట్స్ మరిన్ని ఫీచర్స్ అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి వాట్సాప్ భారతదేశంలోని తన వినియోగదారులను యూపీఐ ద్వారా కాంటాక్ట్‌లకు డబ్బు పంపడానికి, వ్యాపారాలకు చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. వాట్సాప్ కొత్త బిల్ చెల్లింపు వ్యవస్థ ఫీచర్ ఈ సేవలకు పొడిగింపుగా భావిస్తున్నారు. ఈ కొత్త ఫీచర్ ఎప్పుడు ప్రారంభిస్తారో? స్పష్టంగా తెలియరాలేదు. ఈ కొత్త ఫీచర్ 2025 చివరి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల వాట్సాప్ పే యూజర్ ఆన్ బోర్డింగ్ పై పరిమితిని ఎత్తివేసింది. దీంతో భారతదేశంలోని 500 మిలియన్ల కంటే వినియోగదారులకు వాట్సాప్ ఆర్థిక సేవలను అందించగలదు.

## రెండు వేలకుపైగా పెరిగిన గోల్డ్.. వెండి ధర ఎలా ఉందంటే..




దేశవ్యాప్తంగా (ఆదివారం) బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో (ఫిబ్రవరి 9, 2025న) ఉదయం 6.23 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం చూస్తే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 86,670గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79,450కు చేరుకుంది. ఈ క్రమంలో గత 8 రోజుల్లో బంగారం ధరలు దాదాపు రెండు వేల రూపాయలకుపైగా పెరిగాయి.ఇదే 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర ఫిబ్రవరి 1న రూ. 84,490గా ఉంది. ఇక వెండి రేట్ల విషయానికి వస్తే గత 8 రోజుల్లో కూడా ఇవి హెచ్చుతగ్గులకు లోనవుతూ ఒకే స్థాయికి వచ్చాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 99,500 ఉండగా, ఫిబ్రవరి 1న కూడా వెండి రేటు ఇదే స్థాయిలో ఉంది. అంతేకాదు పుత్తడి ధరలు భవిష్యత్తులో లక్ష రూపాయలకు చేరుతాయని నిపుణులు చెబుతున్నారు.పడిపోయిన వ్యాపారం.. ఈ క్రమంలో బంగారం ధర క్రమంగా పెరగడం వల్ల గత ఎనిమిది రోజుల్లో తమ వ్యాపారం 25 శాతం పడిపోయిందని పలువురు వ్యాపారులు అన్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కస్టమర్ల రాక బాగానే ఉంది. కానీ ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు బదులు, అనేక మంది 18 క్యారెట్ల బంగారు ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రస్తుతం బంగారం ధరల పెరుగుదల ట్రెండ్ కొనసాగుతుందని అన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులతోపాటు దేశీయ అంశాలు కూడా కారణాలుగా ఉన్నాయన్నారు.

**14 క్యారెట్ గోల్డ్..**

క్యారెట్ తక్కువగా ఉంటే ఆభరణాలు దృఢంగా ఉంటాయంటున్నారు వ్యాపారులు. అందువల్ల నగల వ్యాపారులు కొత్త, ఆధునిక డిజైన్లతో తక్కువ క్యారెట్ బంగారు ఆభరణాలను తయారుచేస్తున్నారు. 18, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు హాల్‌మార్క్ ఉంటుంది. ఇదే క్రమంలో పలు వ్యాపారులు 14 క్యారెట్ల బంగారు ఆభరణాలను కూడా ప్రవేశపెడుతున్నారు. దీని వల్ల కూడా 18 క్యారెట్లు, 14 క్యారెట్ల బంగారు ఆభరణాలపై ప్రజల్లో మక్కువ పెరుగుతోంది.

## ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం!



ఓలా ఎలక్ట్రిక్ తన కొత్త థర్డ్ జనరేషన్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను శుక్రవారం జనవరి 31న విడుదల చేసింది. తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, కంపెనీ కొత్త శ్రేణితో కూడిన శక్తివంతమైన మోడల్ స్కూటర్‌ను విడుదల చేసింది. కంపెనీ ఈ పోర్ట్‌ఫోలియోలో మొత్తం నాలుగు వేరియంట్లు ఉన్నాయి. దీని ప్రారంభ ధర రూ. 79,999. దీనితో పాటు, ఓలా తన ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ స్కూటర్ S 1 ప్రో ప్లస్‌ను కూడా విడుదల చేసింది. ఇది డ్రైవింగ్ రేంజ్ పరంగా దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ స్కూటర్‌గా మారింది. ఈ ఫ్లాగ్‌షిప్ మోడల్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 320 కి.మీ. వరకు ప్రయాణించగలదని కంపెనీ పేర్కొంది.ఈ లాంచ్ గురించి కంపెనీ యజమాని భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, కొత్తగా విడుదల చేసిన మూడవ తరం స్కూటర్‌ను అనేక ప్రధాన మార్పులతో మార్కెట్లోకి విడుదల చేసినట్లు తెలిపారు.

## ఐపీఎల్ జట్లకు బీసీసీఐ బిగ్ షాక్.. ఇకపై వాటిని వాడొద్దంటూ హెచ్చరికలు..



ఐపీఎల్ ప్రారంభానికి దాదాపు ఒకటిన్నర నెలల ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తన రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఓ కఠినమైన సూచనను ఇచ్చింది. ఐపీఎల్ కోసం కేటాయించిన మైదానాలను లెజెండ్స్ లీగ్, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మొదలైన వాటికి అందుబాటులో ఉంచకూడదని బీసీసీఐ రాష్ట్ర సంఘాలను హెచ్చరించింది. ఐపీఎల్ జట్లకు బీసీసీఐ కూడా పెద్ద దెబ్బ వేసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకారం, ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా ప్రాక్టీస్ కోసం మైదానాలు కేటాయించదు. ఈ మేరకు బీసీసీఐ రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఈ-మెయిల్ కూడా పంపింది.రాష్ట్ర క్రికెట్ సంఘాలకు **బీసీసీఐ ఈ-మెయిల్..**

ఈ విషయంపై బీసీసీఐ రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఈ-మెయిల్ పంపింది. మైదానం, అవుట్ ఫీల్డ్ శుభ్రంగా ఉండాలని బీసీసీఐ ఈ-మెయిల్‌లో పేర్కొంది. అయితే, ఇప్పటికే షెడ్యూల్ చేసిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు ప్రధాన స్క్వేర్, అవుట్‌ఫీల్డ్‌ను ఉపయోగించుకోవచ్చని బీసీసీఐ కూడా తెలిపింది. కానీ, ఐపీఎల్ జట్లు, లెజెండ్స్ లీగ్, స్థానిక మ్యాచ్‌లు, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మొదలైన వాటి ప్రాక్టీస్ సెషన్‌లకు మైదానాలను ఉపయోగించడం నిషేధించింది.

**IPL 2025 మ్యాచ్‌లు ఈ ప్రదేశాల్లోనే..**

'ఐపీఎల్ 2025 మ్యాచ్‌ల పిచ్, అవుట్‌ఫీల్డ్‌ను మంచి స్థితిలో నిర్వహించడం అవసరం' అని బీసీసీఐ తన ఆదేశాలలో పేర్కొంది. వేదికలు ప్రధానంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ , కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ , ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ , రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ముంబై క్రికెట్ అసోసియేషన్ , గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ , తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ల్లోనే జరుగుతుంటాయి.

**ఐపీఎల్ జట్లకు భారీ షాక్..**

బీసీసీఐ ఈ కఠినమైన సూచన తర్వాత, ఐపీఎల్ జట్లకు అతిపెద్ద షాక్ తగిలింది. ఐపీఎల్ 2025 మార్చి 21 నుంచి ప్రారంభం కానుంది. గతంలో, ఐపీఎల్ జట్లు వారి వారి మైదానాల్లో ప్రాక్టీస్ చేసేవి. కానీ, బీసీసీఐ వారి మొత్తం ఆటను చెడగొట్టింది. ఇప్పుడు భవిష్యత్తులో ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో మనం చూడాల్సి ఉంటుంది.


**ఫైనల్ మే 25న..**

ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. కానీ, ప్రధాన తేదీలు వెల్లడయ్యాయి. మొదటి మ్యాచ్ మార్చి 21న, ఫైనల్ మే 25న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతాయి. కాగా, రెండు ప్లే-ఆఫ్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరుగుతాయి.

# స్పోర్ట్స్

## కటక్ వన్డేలో రోహిత్ సెంచరీ..

### 16 నెలల తర్వాత తుఫాన్ ఇన్నింగ్స్



26వ ఓవర్లో ఆదిల్ రషీద్ పై రోహిత్ శర్మ సిక్స్ కొట్టాడు. దీంతో హిట్‌మ్యాన్ 76 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇది అతని వన్డే కెరీర్‌లో 32వ సెంచరీగా నిలిచింది. అతను కేవలం 30 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. 16 నెలల తర్వాత రోహిత్ వన్డేలో సెంచరీ సాధించాడు. అతను తన చివరి సెంచరీని 2023 అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్తాన్‌పై సాధించాడు. 2023 క్రికెట్ ప్రపంచ కప్ సందర్భంగా ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్‌పై 84 బంతుల్లో 131 పరుగులు చేసిన తర్వాత రోహిత్ చేసిన తొలి వన్డే సెంచరీ ఇదే కావడం గమనార్హం. ఇది రోహిత్ కు 32వ వన్డే సెంచరీ కాగా, ఇది ఆల్ టైమ్ జాబితాలో మూడో స్థానంలో ఉంచేలా చేసింది. తొలి రెండు స్థానాల్లో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ ఉన్నారు.ఈ మ్యాచ్ ప్రారంభంలోనే రోహిత్ వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. మ్యాచ్‌కు ముందు అతను క్రిస్ గేల్‌తో 331 సిక్సర్లతో సమం చేశాడు. భారత జట్టు ఛేజింగ్‌లో రెండవ ఓవర్‌లో గస్ అట్కిన్సన్‌ను మిడ్‌వికెట్‌పై సిక్స్ బాదడం ద్వారా వెస్టిండీస్ ఓపెనర్‌ను రోహిత్ శర్మ అధిగమించాడు.

## కటక్ వన్డేలో భారత్ ఘన విజయం.. సిరీస్ మనదే




రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. దీంతో, భారత జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 తేడాతో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. కటక్‌లోని బారాబాటి స్టేడియంలో ఆదివారం ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.భారత కెప్టెన్ రోహిత్ శర్మ 119 పరుగులు చేసి తన 32వ వన్డే సెంచరీని సాధించాడు. శుభమన్ గిల్ 60 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా 3 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తరపున జో రూట్ 69, బెన్ డకెట్ 65 పరుగులు చేశారు. జేమీ ఓవర్టన్ 2 వికెట్లు పడగొట్టాడు. మూడో వన్డే ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



## బాలీవుడ్ బాటలో కృతి శెట్టి

ఉప్పెన' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కృతి శెట్టి ఆ చిత్రం బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించడంతో వరుస అవకాశాలు చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత ఆమె నటించిన 'బంగార్రాజు', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాలు కూడా విజయవంతమయ్యాయి. ఆ తర్వాత ఈ అమ్మడు నటించిన చిత్రాలు డిజాస్టర్‌గానే మిగిలిపోయాయి. దీంతో కృతికి టాలీవుడ్‌లో అవకాశాలు కరవై పోయాయి. దీంతో ఆమె కోలివుడ్ బాట పట్టారు. అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే బాలీవుడ్ ఆఫర్ ఆమె తలుపు తట్టిందనే మాట వినిపిస్తోంది. ఓ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించే భారీ చిత్రంలో కథానాయికగా కృతికి అవకాశం దక్కిందని కొన్నాళ్ల క్రితం ప్రచారం జరిగింది. అయితే బాలీవుడ్‌లో ఆమెకు వచ్చింది హీరోయిన్ అవకాశం కాదు, ఓ స్పెషల్ సాంగ్ కోసమే ఆమెను సంప్రదించార ని తాజాగా కోలీవుడ్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వస్తే తప్ప ఇందులో వాస్తవం ఏమిటనేది తెలియదు.



## నో కాంప్రమైజ్ అంటున్న సాయి పల్లవి

సాయి పల్లవి.. ఇది పేరు కాదు.. బ్రాండ్. మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం కాదు.. తన వల్లే సినిమాలు ఆడే స్థాయికి ఎదిగారు సాయి పల్లవి. కెరీర్ మొదట్నుంచీ తనదైన దారిలోనే వెళ్తున్నారు కానీ కమర్షియల్ సినిమాల కోసం తనను తాను మార్చుకోలేదు ఈ బ్యూటీ.ఇప్పటికీ పర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలే చేస్తున్నారు. ఫిదా నుంచి మొదలు పెడితే.. ఇప్పటి వరకు సాయి పల్లవి చేసిన సినిమాలన్నీ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలే. మధ్యలో ఎంసిఏ మాత్రమే రొటీన్ కమర్షియల్ సినిమా.ఆ తర్వాత మళ్లీ అలాంటి పాత్రల జోలికే వెళ్లలేదు ఈ భామ. గతేడాది అమరన్‌లో శివకార్తికేయన్‌కు ధీటుగా నటించారు పల్లవి.. తాజాగా తండేల్‌లోనూ చైతూను డామినేట్ చేసి బ్లాక్ బస్టర్ అందుకున్నారు.తండేల్‌కు ఇంత క్రేజ్ రావడానికి చైతూతో పాటు సాయి పల్లవి కూడా మేజర్ రీజన్. అలాగే హిందీలో రామాయణ్ సినిమాలో సీతగా నటిస్తున్నారు ఈ భామ. 2026, 2027 దీపావళికి ఈ రెండు భాగాలు రానున్నాయిదీని బట్టి మరో రెండు మూడేళ్ళ వరకు కూడా సాయి పల్లవిని రొటీన్ కమర్షియల్ సినిమాల్లో చూడటం కష్టమే. మొన్న సందీప్ వంగా కూడా తండేల్ వేడుకలో ఇదే చెప్పారు. ఆమె గురించి కొన్ని విషయాలు కూడా పంచుకొన్నారు.

## గార్జియస్ లుక్‌లో ప్రగ్యా జైస్వాల్!



ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ సరసన ఛాన్స్ వచ్చింది. బాలయ్య సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొంది ఈ ముద్దుగుమ్మ. అయితే ఈ సినిమా హిట్ అయినా కానీ ఈ అమ్మడుకు ఊహించిన రేంజ్‌లో అవకాశాలు రాలేదనే చెప్పాలి. ఇక రీసెంట్‌గా ఈ చిన్నది డాకు మహారాజ్ సినిమాతో మరోసారి అభిమానులను పలకరించింది.ఈ మూవీ కూడా మంచి హిట్ అందుకుంది. అయినా కూడా ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రావడం లేదని సమాచారం. అయితే డాకు మహారాజ్ సక్సెస్ ఎంజాయ్ మూడ్‌లో ఉన్న ప్రగ్యా వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ మరోసారి బ్రౌన్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో నెటిజన్స్‌కు చెమటలు పట్టించింది. బ్రౌన్ కలర్ స్కట్ ధరించి ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇందులో ప్రగ్యా చూడటానికి చాలాఅందంగా, సింపుల్‌గా కనిపిస్తుంది.హాట్ హాట్‌గా చూస్తూ..తన గ్లామర్‌తో అందాల ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఇవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి



## ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే..

కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. 'శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**